BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ శుక్రవారం, 02 జనవరి-2026 | balagamtv100@gmail.com | పేజీలు-4

# బలగం TV
BALAGAM
నిజమే బా బలం..ప్రజలే మా బలగం

## జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు



మిగతా 2లో..

## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు..



2లో..

## విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా..




### డాక్టర్ సహా ఏడుగురు అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 01 :** విద్యార్థులు, డాక్టర్లకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఎండీ ఎంఏ, హైబ్రిడ్ గంజాయి, ఇతర మత్తుపదా ర్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఒక డాక్టర్ సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో ఈ సంఘటన జరిగింది. విద్యార్థులు, డాక్టర్లకు కొందరు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు జిల్లా యాంటీ-నార్కోటిక్స్ స్పెషల్ యాక్షన్ ఫోర్స్‌కు సమాచారం అందింది.కాగా, కనియాపురం తోపిల్ ప్రాంతంలోని అద్దె ఇంటిలో డ్రగ్స్ సరఫరాదారులు నివసిస్తున్నట్లు యాంటీ-నార్కోటిక్స్ అధికారులకు తెలిసింది. దీంతో ఆ ఇంటిని చుట్టుముట్టి రైడ్ చేశారు. ఆ ఇంట్లో సోదాలు చేశారు. నాలుగు గ్రాముల ఎండీఎంఏ, గ్రాము హైబ్రిడ్ గంజాయి, వంద గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఏడుగురు నిందితులను అధికారులు గుర్తించారు. డాక్టర్ విఘ్నేష్ దాతన్, డెంటల్ విద్యార్థిని హలీనా, ఐటీ ఉద్యోగి అవినాష్, అసిమ్, అజిత్, అన్సియా, హరీష్‌ను అరెస్ట్ చేశారు. అసిమ్, అజిత్, అన్సియా గతంలో అనేక మాదకద్రవ్యాల కేసుల్లో నిందితులుగా ఉన్నారని నిర్ధారించారు.కాగా, నిందితులకు చెందిన రెండు కార్లు, రెండు బైకులతో పాటు పది మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ బృందాన్ని అడ్డగించే ప్రయత్నం విఫలమైందని పోలీస్ అధికారి తెలిపారు. పోలీస్ వాహనాన్ని కారుతో ఢీకొట్టి నిందితులు పారిపోయినట్లు వెల్లడించారు.

## మావోలకు ఊహించని షాక్..



### లొంగిపోయిన కీలక నేతలు

**హైదరాబాద్, జనవరి1 :** మావోయిస్టు ఉద్యమానికి వరుసగా గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. దళం లోని మరో అగ్రనేత బర్సె దేవా తనతో పాటు 15మంది మావోయిస్టులతో కలిసి తెలంగాణ రాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం బర్సెదేవా తెలంగాణ పోలీసుల అదుపులో ఉన్నప్పటికీ, ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకటి రెండు రోజుల్లో పోలీసుల నుంచి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.బర్సెదేవా, ఇటీవల పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన కరడుగట్టిన మావోయిస్టు నేత హిడ్మాతో కలిసి సుమారు 15 ఏళ్ల పాటు సుదీర్ఘంగా పనిచేసినట్లు తెలుస్తోంది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ)లో కమాండెంట్‌గా పనిచేసిన బర్సెదేవా, అనేక కీలక మావోయిస్టు ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి.సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయిన పలు దాడుల్లో బర్సెదేవాది కీలక పాత్ర ఉన్నట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులు గతంలోనే పేర్కొన్నారు. ఆయనపై ప్రస్తుతం రూ.50 లక్షల రివార్డు ఉంది.ఇటీవల భద్రతా బలగాలు చేపడుతున్న 'ఆపరేషన్ కగార్' పేరుతో సాగుతున్న వరుస ఎన్‌కౌంటర్లు, కఠిన చర్యల నేపథ్యంలోనే బర్సెదేవా లొంగిపోయినట్లు సమాచారం. మావో యిస్టు అగ్రనేతల లొంగుబాటు, దళం బలహీనపడుతున్నడానికి నిదర్శనమని భద్రతా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## న్యూ ఇయర్ షాక్

### మండిపోతున్న కూరగాయల ధరలు




**హైదరాబాద్, జనవరి 01 :** కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన సామాన్యుడికి కూరగాయల ధరలు ఉహించని షాక్ ఇచ్చాయి. ఉదయాన్నే మార్కెట్ కు వెళ్లిన వారు ధరలు చూసి షాక్ అయ్యారు. హైద రా బాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి ప్రధా న నగరాల్లో కూరగాయలు, పండ్లు, మాసం, చికెన్, కోడిగుడ్ల ధరలు సాధారణ ధరలకంటే రెట్టింపు అయ్యాయి.దేశ వ్యాప్తంగా పంటల దిగుబడి తగ్గింది ఈక్రమంలోనే డిమాండ్ కు సరిపడా లేక కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. సాధారణంగా టమాట కిలో రూ.20 నుంచి రూ.30 మించేది కాదు. బీర, బెండ, కాకర, చిక్కుడు కూరగాయలు అన్నీ ఇప్పుడు గరిష్టంగా రూ.50 కూడా దాటేవి కాదు. కానీ ఈరోజు మార్కెట్లో ధరలు ఒక్కసారిగా మారిపోయాయి. బీర, బెండ, కా కర, చిక్కుడు కిలో దగ్గర దగ్గరా రూ.80 నుండి రూ.100కు చేరుకుంది. ఒక్కో సోరకాయ ధర రూ.40, పచ్చిమిర్చి ఏకంగా కిలో రూ.100కు చేరి మంట పుట్టిస్తుంది.స్థానిక మార్కెట్లలో ఇవాళ కిలో టమోటా రూ.72 ధర పలికిందగి.ల్లిపాయలు కిలోకు రూ.42. మునగకాయలు కిలోకు రూ.400 ధర చెల్లించాల్సి వస్తోంది. క్యారెట్ కిలో రూ.64 ఉండగా.. ఫ్రెంచ్ బీన్స్ కిలో రూ.135 ఉంది. గుడ్ల రిటైల్ ధరలు ఒక్కొక్కటి రూ.8 ఉండగా, చికెన్ ఇప్పుడు కిలోకు రూ.280 నుంచి -300కి అమ్ముడవుతోంది. క్యాబేజీ, కాలీఫ్లవర్ వంటి కూరగాయల ధరలు బాగా పెరిగాయి. ముల్లంగి, బీన్స్, కాకరకాయ ఇతర కూరగాయలు ధరలు కూడా బాగా పెరిగాయి.చలి తీవ్రత కూరగాయలపై తీవ్రంగా పడింది. ఎకరానికి టమాట వారానికి 50 బాక్సులు రావాల్సి ఉంటది కానీ, ప్రస్తుతం 20 బాక్సులు రావడం కష్టంగానే ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలి అధికంగా ఉండడంతో 70 శాతం దిగుబడి తగ్గింది. ఎకరాకు వారంలో200 వరకూ వచ్చే సోరకాయలు చలి తీవ్రతతో ఇప్పుడు 80 వస్తున్నాయి.

## న్యూఇయర్ పార్టీలో తీవ్ర విషాదం..

### బార్‌లో మంటలు చెలరేగి 40 మంది మృతి

**హైదరాబాద్, జనవరి 01 :** స్విట్జర్లాండ్‌లో జరిగిన న్యూఇయర్ పార్టీలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. స్కీ రిసార్ట్ పట్టణం క్రాన్స్ మోంటానాలోని ఒక బార్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. ఇప్పటి వరకూ 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా నివేదించింది.లే కాన్స్టెలేషన్ అనే బార్‌లో గురువారం తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో బార్‌లో 100 మందికిపైగా ఉన్నారు. పేలుడు తర్వాత పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటలు బార్ మొత్తం వ్యాపించడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. కొత్త ఏడాది రోజున ఈ ఘటన అనేక కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## వైకుంఠ ఏకాదశి, న్యూఇయర్ వరుస సెలవులతో తిరుమలలో భక్తుల రద్దీ



వైకుంఠ ఏకాదశి, న్యూఇయర్ వరుస సెలవులతో తిరుమలలో భక్తుల రద్దీ అనూ హ్యంగా పెరిగింది. వైకుంఠ ద్వార దర్శనం కోసం వేలాదిగా సామాన్య భక్తులు తిరుమలకు చేరుకుంటు న్నారు. ముఖ్యంగా రేపటి నుంచి సర్వదర్శనానికి తిరిగి అనుమతి ఇవ్వనున్న నేపథ్యంలో, ముందుగానే పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు రావడంతో రద్దీ భారీగా పెరిగింది.తిరుమల, జనవరి1 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి, న్యూఇయర్ వరుస సెలవులతో తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది.

## కృష్ణ, జలాల విషయంలో కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్..



**హైదరాబాద్, జనవరి 01 :** నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందని.. నీటి హక్కుల కోసమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ.. గత పదేళ్లుగా నీటి విషయంలో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని తెలి పారు. కృష్ణ, , గోదావరి జలాలను వాడుకుంటే తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలిచి ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు ఆయన ప్రసంగిం చారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వతంత్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. వాటిని సరిదిద్దుకుంటూ వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల నీటి కేటాయింపులు జరిగాయి. అయితే రాష్ట్రం విడిపోయినప్పుడు ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి లాభదాయకంగా మారింది. తెలంగాణ 299 టీఎంసీలు చాలు అని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. అంటే ఏపీకి 66 శాతం నీళ్లు శాశ్వత హక్కు ఇచ్చేలా కేసీఆర్ సంతకం పెట్టారు" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు కృష్ణ, , గోదావరి జలాలపై ప్రజాభవన్ లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు తాము 90 శాతం పూర్తి చేస్తే కాంగ్రెస్ సర్కార్ వచ్చినాక పూర్తిగా విస్మరించిందన్న కేసీఆర్ వ్యాఖ్యలను ఉత్తమ్ ఖండించారు. సీఆర్, హరీశ్ రావు అవాస్తవాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## రేవంత్ రెడ్డి తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్దాలు..

### క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని పారించారు..!



**హైదరాబాద్, జనవరి 01:** కృష్ణ, నదీజలాల్లో తెలంగాణకు నీటి కేటాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. కొత్త ఏడాది రోజున రేవంత్ తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్దాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని పారించారని, అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ అనుముల రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు అన్నారు. నటనకు ఇచ్చినట్లు అబద్దాలకు కూడా ఆస్కార్ గనుక ఇస్తే అంతర్జాతీయంగా అందరూ ముక్తకంఠంతో రేవంత్ రెడ్డినే ఎంపిక చేస్తారని హరీశ్ పేర్కొన్నారు.బేసిన్లపై బేసిక్ నాలెడ్జ్ లేదన్నది బహిరంగ సత్యం. ఇవాళ కొత్తగా తెలిసింది, ముఖ్యమంత్రికి బచావత్ ట్రిబ్యునల్‌కు, బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు తేడా తెలియదని వెల్లడైంది. పాపం కీర్తిశేషులైన బచావత్ ఏ లోకంలో ఉన్నారో కానీ, ముఖ్యమంత్రిగా మీరు ప్రదర్శిస్తున్న అజ్ఞానాన్ని చూసి ఎంత మదన పడుతున్నారో అని రేవంత్ అబద్ధాలను ఎండగట్టారు ఎమ్మెల్యే. అంతేకాదు నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించడం రేవంతు నైజమ'ని ఆయన మండపడ్డారు.సభకు వస్తే కేసీఆర్‌ను అవమానించం అని ఒకవైపు చెబుతూనే అదే ప్రెస్ మీట్‌లో కేసీఆర్‌ను కసబ్ తో పోల్చుతావా? తెలంగాణ పోరాటాన్ని ఉరకలెత్తించి, నాలుగు కోట్ల ప్రజలను ఒక్కటి చేసి ప్రాణాలకు తెగించి నిరాహారదీక్ష చేసి నీ కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను సాధించిన మహనీయుడిని కసబ్ తో పోల్చిన నీకు సంస్కారం, మర్యాద అనే పదాలకు అర్థం కూడా తెలియదు. నీకు తెలిసిందల్లా అనాగరికమైన భాష, అసభ్య పదజాలం, బూతు ప్రసంగం. కేసీఆర్‌ను, నన్ను ఉరితీయాలని, రాళ్లతో కొట్టాలని అంటూ అనాగరిక వ్యాఖ్యానాలు చేస్తూ మరోవైపు మర్యాద పాటిస్తానని సుద్దపూసలా నటిస్తావా?' అని రేవంత్‌ను హరీశ్ కడిగిపారేశారు. 'బీటింగ్ అరౌండ్ ద బుష్ అన్నట్లు, డొంక తిరుగుడు మాటలు మాట్లాడినవు తప్ప, పోలవరం నల్లమలసాగర్ విషయంలో నేను వేసిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పలేదు ఎందుకు? నువ్వు గోదావరి బనకచర్ల మీద సుప్రీంకోర్టులో పోరాడేదే నిజం అయితే, ఢిల్లీ మీటింగ్ ఎందుకు పోయినవు, కమిటీ ఎందుకు వేసినవు, ఆ కమిటీ వేసిన సంగతి ప్రజలకు వెల్లడించకుండా ఎందుకు రహస్యంగా దాచినవు? కమిటీ వేయడం అంటేనే ఏపీ జలదోపిడికి తలుపులు తెరవడం అనే విషయం మెడకాయ మీద తలకాయ ఉన్న వారెవరికైనా అర్థం అవుతది. కృషాలో 763 టిఎంసీలు నువ్వు అడుగుతుంటే కేసీఆర్ 299 టిఎంసీలకు ఒప్పుకున్నాడని నిర్లజ్జగా, నిస్సిగ్గుగా అబద్దాలాడినవు. కేసీఆర్ గారు 299కి ఒప్పుకున్నది నిజం అయితే, మొత్తం 811 టిఎంసీలు పున:పంపిణీ చేయాలని రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే ఎందుకు లేఖ రాసారు? ఈరోజు నువ్వు కొత్తగా 71శాతం వాటా తెలంగాణకు రావాలని మాట్లాడినవు, ఆనాడే కేసీఆర్ గారు 811 టిఎంసీల్లో 69శాతం తెలంగాణకు దక్కాలని డిమాండ్ చేసిన విషయం నీకు తెలియదా?' అని రేవంత్‌పై హరీశ్ రావు నిప్పులు చెరిగారు.

## బంగ్లాలో హిందువులపై ఆగని దాడులు





**హైదరాబాద్, జనవరి 01 :** బంగ్లాదేశ్ లో విద్యార్థి నాయకుడి హత్య తర్వాత హిందువులపై మొదలైన దాడులు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థి నేత ఉస్మాన్ హాదీ హత్య తర్వాత అక్కడి తాత్కాలిక ప్రభుత్వాన్ని కూడా లెక్కచేయకుండా అల్లరిమూకలు రెచ్చిపోతున్నాయి. ఈ నేపథ్యంలో హిందువులపై మొదలైన దాడులకు కొనసాగింపుగా తాజాగా ఖోంకన్ దాస్ అనే మరో హిందువుపై దాడి చేసి నిప్పంటించారు.నిన్న షరియత్‌పూర్ జిల్లాలో మెడికల్ షాప్ నిర్వహిస్తున్న 50 ఏళ్ల ఖోంకన్ దాస్ ఇంటికి వెళ్తుండగా.. ఓ గుంపు అతన్ని అడ్డగించింది. అతని కడుపు దిగువ భాగంలో పొడిచి, కొట్టి, పెట్రోల్ పోసి నిప్పంటించింది. అయితే అతను సమీపంలోని చెరువులోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. దాస్ తన మెడికల్ షాపు మూసివేసి ఇంటికి తిరిగి వస్తుండగా దాడి జరిగిందని అతని భార్య తెలిపింది. ఇది ఎవరు చేశారో తనకు తెలియదని, కానీ తమకు న్యాయం కావాలని ఆమె వేడుకుంది. తన భర్త ఒక సాధారణ వ్యక్తి అని, అతను ఎవరికీ హాని చేయలేదని, ఎవరినీ బాధపెట్టలేదని తెలిపింది. రెండు వారాల్లో బంగ్లాదేశ్‌లో హిందువుపై జరిగిన నాల్గవ దాడి ఇది. డిసెంబర్ 18న మైమెన్సింగ్‌లోని భలుకా ఉపజిల్లాలోని తన ఫ్యాక్టరీలో ఒక ముస్లిం సహెూద్యోగిపై తప్పుడు దైవదూషణ ఆరోపణలపై 25 ఏళ్ల హిందూ యువకుడు దీపు చంద్ర దాస్‌ను మూక దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఆ గుంపు దాస్‌ను హత్య చేసి, ఆపై అతని మృతదేహాన్ని చెట్టుకు వేలాడదీసి నిప్పంటించింది. తర్వాత డిసెంబర్ 24న బంగ్లాదేశ్‌లోని కలిమోహర్ యంహనియంన్ లోని పెహా స్పైస్న్ డంగా ప్రాంతంలో 29 ఏళ్ల అమృత్ మండల్ అనే మరో హిందూ యువకుడిని ఒక గుంపు కొట్టి చంపిందని ఆరోపణలు ఉన్నాయి. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మూకదాడులు, హత్యలపై భారత్ ఇప్పటికే ఆగ్రహం వ్యక్తం చేసింది. మైనార్టీలపై దాడులు సరికాదని తెలిపింది. అయితే బంగ్లాదేశ్ మాత్రం భారత్ ఆందోళనలను పట్టించుకోకపోవడంతో పరిస్థితులు మరింత దిగజారుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ దాడులపై స్పందిస్తూ.. బంగ్లాదేశ్ బహిష్కృత ప్రధాన మంత్రి షేక్ హసీనా.. అక్కడి యూనుస్ ప్రభుత్వం మతపరమైన మైనారిటీలను రక్షించడంలో విఫలమైందని ఆరోపించారు. తీవ్రవాదులు విదేశాంగ విధానాన్ని నిర్దేశించడానికి అనుమతిస్తున్నారని విమర్శించారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు





**జిల్లా ఎస్పీ**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు, సిబ్బందికి,మీడియా మిత్రులకు పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచ నలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు మరింత చేరువగా ఉండి, ప్రజ లతో సమన్వయంతో పని చేస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు మరియు పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లాను శాంతియుతంగా నిలబెట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో , ఆనందంగా ఉండాలని కోరుకుంటూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుందని ఎస్పీ గారు పేర్కొన్నారు.

## మందుబాబులకు బంపరాఫర్

**హైదరాబాద్, జనవరి 01 :** కొత్త సంవత్సర వేడుకలకు రంగం సిద్ధం అవుతోంది. న్యూ ఇయర్ వేళ హోటళ్లు... రిసార్టుల్లో స్పెషల్ కార్యక్రమాలు ఏర్పాటు చేసాయి. ఇక మద్యం షాపులు భారీగా నిల్వలు ఆర్డర్లు చేసాయి. ప్రత్యేకంగా మందుబాబులు సెలబ్రేషన్స్ కు సిద్ధం అవుతున్నారు. ఇదే సమయంలో పోలీసులు గ్రేటర్ పరిధిలో ఆంక్షలు విధించారు. ముందస్తు హెచ్చరికలు చేసారు. కాగా... న్యూ ఇయర్ వేళ మందుబాబు లను సురక్షితంగా.. ఫ్రీగా ఇంటి వద్దకు తీసుకెళ్లేందుకు ఇక ఆఫర్ అందుబాటులోకి వచ్చింది. కొత్త సంవత్సర వేడుకలకు అందరూ సిద్ధం అవుతున్నారు. మరికొన్ని గంటల్లో న్యూ ఇయర్ వేడుకలు ప్రారంభం కానున్నాయి. న్యూ ఇయర్ వేడుకల్లో సాధారణంగా మందు వినియోగం ఎక్కువగా ఉంటుంది. మద్యం సేవించి ఆ మత్తులో స్వయంగా ఇంటికి వెళ్లలేని వారు తమకు కాల్ చేస్తే ఉచితంగా ఇంటికి చేరవేస్తామని తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్స్ వర్కర్స్ యూనియన్ ( టీజీపీడబ్ల్యుయూ) వెల్లడించింది. ఈ నెంబర్ 8977009804 కు కాల్ చేస్తే ఉచిత రైడ్ సౌకర్యాన్ని అందజేస్తామని స్పష్టం చేసింది. మద్యం సేవించి వాహనాలు నడపకుండా నిరోధించ డమే లక్ష్యంగా ఈ ఉచిత రవాణా సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు వెల్లడించారు. వీరి కోసం డిసెంబర్ 31వ తేదీ రాత్రి 11.00 గంటల నుంచి జనవరి 1వ తేదీ రాత్రి 1.00 గంట వరకు ఈ ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది. ప్రధానంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. గత ఎనిమిదేళ్లుగా న్యూ ఇయర్ వేళ.. రాత్రుల్లో ఈ తరహా ఉచిత రైడ్స్ సేవలు అందిస్తున్నట్లు టీజీపీడబ్ల్యాయు గుర్తు చేసింది. మద్యం తాగి వాహనం నడపలేని వారి కోసం మొత్తం 500 వాహనాలు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పింది. అందుకోసం క్యాబ్‌లు, ఆటోలు, ఈవీ బైక్‌లు అందుబాటులో ఉంచినట్లు తెలంగాణ గిగ్ అండ్ ప్లాటామ్ వర్కర్స్ యూనియన్ పేర్కొంది. ప్రచారం కింద ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించింది. అటు పోలీసులు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ వేళ ఆంక్షలు విధించారు. ఎవరైనా రోడ్ల పైన హద్దు మీరితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే సమయంలో టీజీపీడబ్ల్యాయు ఆఫర్ మందుబాబులకు వరంగా మారనుంది.

## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు..

### ఆందోళన వ్యక్తం చేస్తున్న సామాజిక వేత్తలు



**హైదరాబాద్, జనవరి 01:** న్యూ ఇయర్ వేళా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు ఆల్ టైం రికార్డును బ్రేక్ చేశాయి. 2025 డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో ఏకంగా రూ. 5,102 కోట్ల విలు వైన మద్యం విక్రయాలు జరిగాయాని ఎక్సైజ్ అధికారులు వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో మాత్రమే సుమారు రూ. 750 కోట్ల వరకు అమ్మకాలు జరగడం విశేషం. దీంతో ఇప్పటి వరకు ఉన్న రికార్డులన్నీ బ్రేక్ అయ్యాయి. ఇందుకు గల కారణాలను ఎక్సైజ్ వివరించారు.న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌తో పాటు సర్పంచ్ ఎన్నికలు రావడం మద్యం అమ్మకాలపై గణనీయమైన ప్రభావం చూపినట్లు పేర్కొన్నారు. ఈ భారీ ఆదాయానికి మరో ప్రధాన కారణంగా కొత్త మద్యం పాలసీని అధికారులు పేర్కొన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్ర ఆబ్కారీ శాఖకు భారీ ఆదాయం సమకూరిన.. ఇలాంటి పద్ధతుల్లో రావడం ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇది సమజంలో అశాంతికి దారి తీసే అవకాశాలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి అడ్లూరి
- ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్, జనవరి1 :** అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నా రు. బుగ్గారం మండలంలోని సిరికొండ గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఇండిపెండెంట్ సర్పంచ్ పంచిత ధర్మరాజు, గ్రామస్థులు, యువతతో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సంక్షే మమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రా ధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల నమ్మకంతో గెలిచిన సర్పంచ్ ధర్మరాజు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోష కరమైన విషయమని పేర్కొన్నారు. సిరికొండ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహ కారం అందిస్తామని హామీ ఇచ్చారు. యువత రాజ కీయాల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి భాగస్వా ములు కావాలని మంత్రి పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ ధర్మరాజు మాట్లాడుతూ,ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి ముందుకు సాగుతానని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాస్, నాయకులు కుంట మహేస్, కార్యక ర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి

**హైదరాబాద్, జనవరి1 :** గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవణ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు తుంగూర్ సర్పంచ్ గెలిచిన అర్షకోట రాజగోపాల్ రావ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా గ్రామ పంచాయతీ భవన నిర్మానానికి స్థలాన్ని అఫిడవిట్ రూపంలో పంచాయతీరాజ్ డీఈ మిలింద్‌కు అప్పగిం చారు. గ్రామ పంచాయతీ నిర్మాణానికి 20లక్షల నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.

## 1 నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు : జిల్లా ఎస్పీ.

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణలను రక్షించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి 31 వరకు జాతీ య రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ తెలిపారు. ఈసందర్భంగా రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలకు సంబం ధించిన పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాల యంలో ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ.. రోడ్డు భద్రత మాసో త్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అవగాహన,వేగ నియం త్రణ, ట్రాఫిక్ సంకేతాల పాటింపు వంటి అంశా లపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశా లలు, కళాశాలలు, ప్రధాన చౌరస్తాలు, బస్టాండ్‌లు తదితర ప్రజా రద్దీ ప్రాంతాల్లో



అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవం తులను చేయ నున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమా దాలను తగ్గించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్, అదనపు ఎస్పీ చంద్రయ్య, లక్ష్మణ్ DTO, వంశీధర్ MVI, రజిని దేవి AMVI , పృథ్వీరాజ్ వర్మ AMVI పాల్గొన్నారు.

### 22వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇప్పపూల అజయ్

## నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్



**బలగం టీవీ, వేములవాడ :** కాంగ్రెస్ పార్టీ నాయకులు 22వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ గారి క్యాలెండర్ వేములవాడ తిప్పాపూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగానూతనసంవత్సరక్యాలెండర్ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఇప్పపూల అజయ్ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్..రంగారెడ్డి జిల్లాల్లో మార్పులు, చేర్పులు



**హైదరాబాద్, జనవరి 01 :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పునర్విభజన తరహా లోనే రంగారెడ్డి.. హైదరాబాద్ జిల్లాల్లోనూ మార్పుల దిశగా కసరత్తు చేస్తోంది. గ్రేటర్ పరిధిలోని ఈ రెండు జిల్లాల్లో మార్పులు.. చేర్పులు చేయనుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మార్చిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలని డిసైడ్ అయింది. ఈ మేరకు తుది రూపు ఇచ్చేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తు న్నారు. హైదరాబాద్ ను పునర్విభజించిన విధంగానే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమి షనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు, జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ పరిధిలో మూడు జిల్లాలు ఉన్నాయి. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మార్చిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చనుంది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలిసింది. నూత నంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఓ కొత్త జిల్లాను ఏర్పాటు చేసేందుకు కసరత్తు కొనసాగుతోంది. వీటికి సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాలో ప్రస్తుతం 16 మండలాలు న్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మం డలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నట్లుగా తెలుస్తోంది. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని మల్కాజ్ గిరి ప్రాంతంలో భాగం చేయాలని నిర్ణయిం చారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలు ప్రస్తుతం ఉండగా, ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలా లకు విస్తరించనుంది. కాగా, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్ర స్తుతం సైబరా బాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో విస్తరించి ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిష నరేట్ పరిధి ఎంతవరకు ఉందో జిల్లా అంతవరకు విస్తరించను న్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లా లోని హయత్‌నగర్, సరూర్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్ (హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధి లో అబ్దుల్లాపూర్ మెట్ మండలం ఉండగా అది జీహెచ్‌ఎంసీ పరిధి దాటి ఉండడం వల్ల ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో పలు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు, గేటెడ్ క మ్యూ నిటీలుండడం వల్ల అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజిం చను న్నట్లుగా సమాచారం. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ కమిషరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## న్యూఇయర్ వేళ విషాదం..

## జర్మనీలో తెలంగాణ విద్యార్థి మృతి



**హైదరాబాద్, జనవరి 01:** ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థులు అక్కడ ప్రమాదవశాత్తా ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఇటీవలే అనేకం చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం అమెరికాలో తెలంగాణకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరవకముందే తాజాగా మరో స్టూడెంట్ మృతి చెందారు.కొత్త ఏడాది రోజున జర్మనీ లో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించు కునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. హృతిక్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ఆ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## • ఎంపీ రఘునందన్



సిద్దిపేట, జనవరి1 : పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయా లని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. ఇవాళ(గురువారం) అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘు నందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాట ర్ ప్లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు ఎంపీ రఘునందన్ రావు. మహాత్మాగాంధీ కలలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామ పంచాయతీల ఏర్పాటుకు క ృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు. మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశించారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు - మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# పోలీసులకు చుక్కలు చూపించిన యువకుడు..



హైదరాబాద్, జనవరి 01 : న్యూ ఇయర్ సందర్భంగా హైదరాబాద్ నగర వ్యాప్తంగా పోలీసులు బుధవారం రాత్రి విస్త ృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు ఓ యువకుడు చుక్కలు చూపించాడు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒక యువకుడు పోలీసులతో దురుసుగా ప్రవర్తించాడు. అంతే కాకుండా మద్యం మత్తులో వింత వింతగా ప్రవర్తించసాగాడు. తన బైక్ ను తిరిగి ఇవ్వాలని పోలీసులతో గొడవపడ్డాడు. ఇందుకు సంబంధించిన ద ృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారుతున్నాయి. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ లో పోలీసులు నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వింత వింత ఘటనలు జరిగాయి. పోలీసులకు మందు బాబులు భారీగా పట్టుబడ్డారు. ఈ మేరకు మద్యం సేవించి వాహనాలు నడిపిన 2,731 మందిపై కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు ఓ యువకుడు చుక్కలు చూపించాడు. తన బైక్ తనకు ఇప్పించాలని తలను గోడకేసి కొట్టుకున్నాడు. అంతేకాక పోలీసులతో దౌర్జన్యానికి దిగాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో పోలీసులు నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వింత వింత ఘటనలు జరిగాయి. పోలీసులకు మందు బాబులు భారీగా పట్టుబడ్డారు. ఈ మేరకు మద్యం సేవించి వాహనాలు నడిపిన 2,731 మందిపై కేసులు నమోద య్యాయి. ఈ క్రమంలో నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీ సులకు ఓ యువకుడు చుక్కలు చూపించాడు. తన బైక్ తనకు ఇప్పించాలని తలను గోడకేసి కొట్టుకున్నాడు.పోలీసులతో దౌర్జన్యా నికి దిగాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

# బంగ్లాలో హిందువులపై ఆగని దాడులు

## • దాడి చేసి నిప్పు పెడితే-కొలనులో..!





హైదరాబాద్, జనవరి 01 : బంగ్లాదేశ్ లో విద్యార్థి నాయకుడి హత్య తర్వాత హిందువులపై మొదలైన దాడులు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థి నేత ఉస్మాన్ హాదీ హత్య తర్వాత అక్కడి తాత్కాలిక ప్రభుత్వాన్ని కూడా లెక్కచేయకుండా అల్లరిమూకలు రెచ్చిపోతున్నాయి. ఈ నేపథ్యంలో హిందువులపై మొదలైన దాడులకు కొనసాగింపుగా తాజాగా ఖోంకన్ దాస్ అనే మరో హిందువుపై దాడి చేసి నిప్పంటించారు. నిన్న షరియత్‌పూర్ జిల్లాలో మెడికల్ షాప్ నిర్వహిస్తున్న 50 ఏళ్ల ఖోంకన్ దాస్ ఇంటికి వెళ్తుండగా.. ఓ గుంపు అతన్ని అడ్డగించింది. అతని కడుపు దిగువ భాగంలో పొడిచి, కొట్టి, పెట్రోల్ పోసి నిప్పంటించింది. అయితే అతను సమీపంలోని చెరువులోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. దాస్ తన మెడికల్ షాపు మూసివేసి ఇంటికి తిరిగి వస్తుండగా దాడి జరిగిందని అతని భార్య తెలిపింది. ఇది ఎవరు చేశారో తనకు తెలియదని, కానీ తమకు న్యాయం కావాలని ఆమె వేడుకుంది. తన భర్త ఒక సాధారణ వ్యక్తి అని, అతను ఎవరికీ హాని చేయలేదని, ఎవరినీ బాధపెట్టలేదని తెలిపింది. రెండు వారాల్లో బంగ్లాదేశ్‌లో హిందువుపై జరిగిన నాల్గవ దాడి ఇది. డిసెంబర్ 18న మైమెన్సింగ్‌లోని భలుకా ఉపజిల్లాలోని తన ఫ్యాక్టరీలో ఒక ముస్లిం సహోద్యోగిపై తప్పుడు దైవదూషణ ఆరోపణలపై 25 ఏళ్ల హిందూ యువకుడు దీపు చంద్ర దాస్‌ను మూక దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఆ గుంపు దాస్‌ను హత్య చేసి, ఆపై అతని మ ృతదేహాన్ని చెట్టుకు వేలాడదీసి నిప్పంటించింది. తర్వాత డిసెంబర్ 24న బంగ్లాదేశ్‌లోని కలిమోహర్ యూనియన్‌లోని హొసైన్‌డంగా ప్రాంతంలో 29 ఏళ్ల అమ ృత్ మండల్ అనే మరో హిందూ యువకుడిని ఒక గుంపు కొట్టి చంపిందని ఆరోపణలు ఉన్నాయి. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మూకదాడులు, హత్యలపై భారత్ ఇప్పటికే ఆగ్రహం వ్యక్తం చేసింది. మైనార్టీలపై దాడులు సరికాదని తెలిపింది. అయితే బంగ్లాదేశ్ మాత్రం భారత్ ఆందోళనలను పట్టించుకోకపోవడంతో పరిస్థితులు మరింత దిగజారుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ దాడులపై స్పందిస్తూ.. బంగ్లాదేశ్ బహిష్క ృత ప్రధాన మంత్రి షేక్ హసీనా.. అక్కడి యూనస్ ప్రభుత్వం మతపరమైన మైనారిటీలను రక్షించడంలో విఫలమైందని ఆరోపించారు. తీవ్రవాదులు విదేశాంగ విధానాన్ని నిర్దేశించడానికి అనుమతిస్తున్నారని విమర్శించారు.

# భవిష్యత్తును మార్చే శక్తి విద్య ఒక్కటే

## సర్పంచ్ బానోత్ కావేరి




హైదరాబాద్, జనవరి 01 : మనిషి భవిష్యత్తును మార్చే శక్తి ఒక విద్యకే ఉంటుందని నార్నూర్ సర్పంచ్ బానోత్ కావేరి అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సర్పంచ్ బానోత్ కావేరిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ కావేరి మాట్లాడుతూ.. నేను మీలాగే విద్యార్థి దశ నుంచి ఉన్నత చదువులు చదివి రాజకీయంలోకి అడుగుపెట్టానన్నారు. ప్రజా సేవ కోసంప్రజలు తనను సర్పంచ్‌గా గెలిపించారని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని, ఆ దిశగా కష్టపడి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలోని సమస్యలు ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరించేందుకు తన వంతు క ృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.

# గ్రామ అభివృద్ధికి కృషి



బీర్‌పూర్ జనవరి 1 : గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవణ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు తుంగూర్ సర్పంచ్ గెలిచిన అర్షకోట రాజగోపాల్ రావ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా గ్రామ పంచాయతీ భవన నిర్మానానికి స్థలాన్ని అఫిడవిట్ రూపంలో పంచాయతీరాజ్ డీఈ మిలింద్‌కు అప్పగిం చారు. గ్రామ పంచాయతీ నిర్మాణానికి 20లక్షల నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ రాంచంధర్ రావ్, ఉప సర్పంచ్ శీలం లింగన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో దారుణం..

## • ముగ్గురు పిల్లలకు విషం ఇచ్చి తండ్రి ఆత్మహత్య



అమరావతి : నంద్యాల దారుణం చోటు చేసుకుంది. ముగ్గురు పిల్లలను పోషించలేక ఓ భవన కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఉయ్యాలవాడ మండలం తుడుములదిన్నె గ్రామంలో సురేంద్ర (35) అనే భవన కార్మికుడు భార్య మహేశ్వరి 32) అనారో గ్యంతో గతేడాది ఆగస్టు 16న ఆత్మహత్య చేసుకుంది. వీరికి కావ్యశ్రీ(7), ధ్యానేశ్వరి(4), సూర్య గగన్ (2) , ముగ్గురు పిల్లలు న్నారు. వీరికి పాలలో విషమిచ్చి తాను తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, జనవరి 01: యాదాద్రి భువనగిరి : రాష్ట్రంలో నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026 కొనసాగుతాయని రోడ్డు రవాణా శాక మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. యాదగిరి గుట్టలో నేటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రతి పౌరుడు రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహన సదస్సులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి విద్యార్థి దగ్గర, వారి తల్లిదండ్రుల నుండి రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామనే హామీ పత్రం తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పాఠశాల రోడ్ సేఫ్టీ క్లబ్‌లో చేరాలని సూచించారు. భవిష్యత్ అంతా రోడ్ సేఫ్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రయత్నం జరుగుతుందని వివరించారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో అనేక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ పక్షాన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేళ 56 శాతం పెరిగిన డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు..



హైదరాబాద్, జనవరి 01 : దేశ రాజధాని ఢిల్లీలో కొత్త సంవత్సరం వేళ డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు గత ఏడాదితో పోలిస్తే 56 శాతం పెరిగినట్లు పోలీసులు వెల్లడించారు. న్యూ ఇయర్ వేళ 868 డ్రంకెన్ డ్రైవింగ్ చలాన్లు జారీ చేసినట్లు పోలీసులు చెప్పారు. గత ఏడాది ఇదే రోజు ఆ సంఖ్య 558గా ఉన్నట్లు పేర్కొన్నారు. పటిష్టమైన రీతిలో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయడం వల్ల కేసుల సంఖ్య పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. డ్రంకెన్ డ్రైవింగ్, స్పీడింగ్, మోటార్‌సైకిల్ స్టంట్స్, ప్రమాదకర ఉల్లంఘనలను అడ్డుకునేందకు ప్రత్యేక ట్రాఫిక్ బ ృందాలను మోహరించినట్లు అధికారులు చెప్పారు. మద్యం సేవించి వాహనం నడిపిన కేసులు పెరగడం ఆందోళనకరమే అని కొందరన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రంతా అనేక ప్రదేశాల్లో బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించినట్లు పోలీసులు చెప్పారు. చెకింగ్‌ను తప్పించుకునే బైకర్‌లను పట్టుకునేందుకు అనేక చోట్ల చెక్‌పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. సీసీటీవీ నిఘా ద్వారా సమర్థవంతంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ కొనసాగించినట్లు చెప్పారు. న్యూ ఇయర్ సంబరాల నేపథ్యంలో ఢిల్లీ పోలీసు శాఖ అదనంగా సుమారు 20 వేల సిబ్బందిని శాంతి, భద్రతల కోసం మోహరించింది. జనం రద్దీగా ఉండే ప్రదేశాలైన కన్నాట్ ప్లేస్, హౌజ్ ఖాస్, ఏరోసిటీ వద్ద ప్రత్యేక నిఘా పెట్టారు. కేవలం జరిమానా విధించడం మాత్రమే కాదు అని, మద్యం తాగి వాహనం నడపరాదు అన్న బలమైన సందేశాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో పకడ్బందీగా ప్లాన్ అమలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# జర్మనీలో తెలంగాణ విద్యార్థి మృతి

హైదరాబాద్, జనవరి 01: ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థులు అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఇటీవలే అనేకం చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం అమెరికాలో తెలంగాణకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరవకముందే తాజాగా మరో స్టూడెంట్ మ ృతి చెందారు. కొత్త ఏడాది రోజున జర్మనీ లో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హ ృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించు కునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మ ృతి చెందాడు. హ ృతిక్ రెడ్డి మ ృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా..

## డాక్టర్ సహా ఏడుగురు అరెస్ట్



హైదరాబాద్, జనవరి 01 : విద్యార్థులు, డాక్టర్లకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఎండీఎంఏ, హైబ్రిడ్ గంజాయి, ఇతర మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఒక డాక్టర్ సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో ఈ సంఘటన జరిగింది. విద్యార్థులు, డాక్టర్లకు కొందరు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు జిల్లా యాంటీ-నార్కోటిక్స్ స్పెషల్ యాక్షన్ ఫోర్స్‌కు సమాచారం అందింది. కాగా, కనియాపురం తోపిల్ ప్రాంతంలోని అద్దె ఇంటిలో డ్రగ్స్ సరఫ రాదారులు నివసిస్తున్నట్లు యాంటీ-నార్కో టిక్స్ అధికారులకు తెలిసింది. దీంతో ఆ ఇంటిని చుట్టుముట్టి రైడ్ చేశారు. ఆ ఇంట్లో సోదాలు చేశారు. నాలుగు గ్రాముల ఎండీఎంఏ, గ్రాము హైబ్రిడ్ గంజాయి, వంద గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఏడు గురు నిందితులను అధికారులు గుర్తించారు. డాక్టర్ విఘ్నేష్ దాతన్, డెంటల్ విద్యార్థిని హలీనా, ఐటీ ఉద్యోగి అవినాష్, అసిమ్, అజిత్, అన్సియా, హరీష్‌ను అరెస్ట్ చేశారు. అసిమ్, అజిత్, అన్సియా గతంలో అనేక మాదకద్రవ్యాల కేసుల్లో నిందితులుగా ఉన్నారని నిర్ధారించారు. కాగా, నిందితులకు చెందిన రెండు కార్లు, రెండు బైకులతో పాటు పది మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ బ ృందాన్ని అడ్డగించే ప్రయత్నం విఫలమైందని పోలీస్ అధికారి తెలిపారు. పోలీస్ వాహనాన్ని కారుతో ఢీకొట్టి నిందితులు పారిపోయినట్లు వెల్లడించారు.

# 2025 టాలీవుడ్ బాక్సాఫీస్ వెలవెల..



## స్టార్ హీరోల జాడ ఏది..?

2025 సంవత్సరం టాలీవుడ్‌కు పెద్ద బ్లాక్‌బస్టర్ హిట్స్ లేని సంవత్సరంగా మిగిలిపోయింది. పలు భారీ బడ్జెట్ చిత్రాలు బాక్సా ఫీస్ దగ్గర బోల్తా పడగా, కొన్ని చిన్న బడ్జెట్ చిత్రాలు మాత్రం అందరినీ సర్‌ప్రైజ్ చేస్తూ సూపర్ సక్సెస్ అందుకున్నాయి. అయితే, చాలా మంది స్టార్ హీరోలు ఈ సంవత్సరంలో ఎలాంటి సినిమాను తెరకెక్కించకుండా బాక్సాఫీస్ దగ్గర సైలెంట్‌గా ఉండిపో యారు.టాలీవుడ్‌లో చాలా మంది హీరోలు తమ సినిమాలతో పండుగ వాతావరణం తీసుకొస్తారు. కానీ, ఈ ఏడాదిలో కొందరు మాత్రమే బాక్సాఫీస్ దగ్గర తమ సినిమాలను రిలీజ్ చేశారు.అయితే, 2025లో పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున వంటి హీరోలు రెండేసి సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర సందడి చేశారు. మిగతా హీరోలు ఒక సినిమాతో రావడం లేదా ఎలాంటి సినిమా రిలీజ్ లేకుండా ఉండటం చేశారు. 2025లో విక్టరీ వెంకటేష్ ఒక్కడే బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటాడు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఈ ఏడాదికి ఓ సాలిడ్ బూస్ట్ ఇవ్వడమే కాకుండా తన కెరీర్‌లోనే బెస్ట్ చిత్రంగా రూ. 300 కోట్ల వసూళ్లతో దుమ్ములేపాడు.

# 2025లో టాలీవుడ్ దగ్గర చిన్న సినిమాలు పెద్ద ఇంపాక్ట్..

## ఊహించని సెన్సేషన్

ఈ ఏడాది 2025 మాత్రం తెలుగు సినిమాకి ఏమంత గొప్పగా సాగలేదు. బాక్సాఫీస్ వద్ద భారీ అంచనాలతో వచ్చిన పలు భారీ సినిమాలు నిరాశపరిచాయి. రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్', పవన్ కళ్యాణ్ 'హరి హర వీర మల్లు', జూనియర్ ఎన్టీఆర్ 'వార్ 2' వంటి అవైటెడ్ చిత్రాలు ఈ ఏడాది అతిపెద్ద పరాజయాలుగా నిలిచాయి. కొన్ని సినిమాలు కాస్త మెరుగ్గా రాణించినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రం నష్టాలను మిగిల్చాయి.కొన్ని సినిమాల కలెక్షన్లు నంబర్స్ ప్రకారం భారీ లెవెల్లో కనిపించినప్పటికీ, ఏరియా వారీ వివరాలు చూస్తే పరిశ్రమ ప్రస్తుతం టాలీవుడ్ లో పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నాయా అనేది తెలుస్తుంది. అన్ని ప్రాంతాల్లో లాభాలను అందించిన చిత్రాలు వేళ్ల మీదనే లెక్కపెట్టవచ్చు. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో కూడా రెండు చిన్న సినిమాలు అద్భుతాలు సృష్టించి, 2025 టాలీవుడ్ ఊహించని విజయాలు గా నిలిచాయి. కోర్ట్: స్టేట్ వర్సెస్ నోబడీ.. యువ నటీనటులు హర్ష్ రోషన్, శ్రీదేవి ఆపాల ప్రధాన పాత్రల్లో ప్రియదర్శి పులికొండ, సాయి కుమార్ మరియు శివాజీ ఇందులో కీలక పాత్రలలో నాచురల్ స్టార్ నాని నిర్మాణంలో వచ్చిన సినిమా ఇది. మైనర్లపై అత్యాచారాలు చేసేవారిని కఠినంగా శిక్షించేందుకు ఉద్దేశించిన పోక్సో చట్టం దుర్వినియోగం




నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. అంతే కాకుండా చట్టం అనేది ప్రతీ ఒక్కరికీ తెలియాలి అనే మంచి సందేశాన్ని కూడా మేక ర్స్ ఈ సినిమా ద్వారా ఇచ్చే ప్రయత్నం చేశా రు. నిర్మాత, నాని కాన్ఫిడెన్స్ స్టేట్మెంట్ లు అందరి దృష్టి దీనిపై పడేలా చేసింది. ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నాని ఒక అడుగు ముందు కేసి, "ఒకవేళ మీకు 'కోర్ట్' నచ్చకపోతే, నా 'HIT3' సినిమా చూడకండి" అంటూ సం చలన వ్యాఖ్యలు చేశారు. తన సొంత సినిమా నే రిస్క్‌లో పెట్టేలా నాని చేసిన ఈ ప్రకటన సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది, సినిమాపై అవగాహన పెంచింది.ప్రేమలో సాంగ్ చార్ట్‌బస్టర్‌గా నిలవడం సినిమాకు కలిసొచ్చింది. పెయిడ్ ప్రీమియర్స్ ద్వారా పాజిటివ్ టాక్ రావడంతో సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ముఖ్యంగా శివాజీ పోషించిన 'మంగపతి' పాత్ర చర్చనీయాంశంగా మారిం ది. డెబ్యూ డైరెక్టర్ రామ్ జగదీష్ ఇంత సున్నితమైన అంశాన్ని అద్భు తంగా తెరకెక్కించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈచిత్రం బాక్సాఫీస్ వద్దే కాకుండా OTTలో కూడా మంచి సక్సెస్ సాధించింది. లిటిల్ హార్ట్స్ : డైరెక్ట్‌గా డిజిటల్ రిలీజ్ కావాల్సిన ఈ సినిమా థియేటర్లలోకి వచ్చి ఈ సినిమా ఒక ఊహించని సక్సెస్ ని కొట్టి ట్రేడ్ సర్కిల్స్ ని షాక్ కి గురి చేసింది. యూట్యూబ్ ఫేమ్ మౌళి తనుజ్ ప్రశాంత్ హీరోగా హీరో యిన్ శివాని నగరం, మరియు దర్శకుడు సాయి మార్తాండ్ కెరీర్‌లను ఈ సినిమా మార్చేసింది.కేవలం 2కోట్ల బడ్జెట్‌తో రూపొం దిన ఈ రొమాంటిక్ కామెడీ ఏకంగా 40 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. నిర్మాతల కు ఈ సినిమా రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్‌ని అందించింది. ఫ్రెష్ కథనం, కొత్త నటీనటులు, స్వచ్ఛమైన కామెడీ, మరియు సింజిత్ ఎర్రమిల్లి సంగీతం ఈ సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. సినిమా ప్రమోషన్స్ కూడా వినూ త్నంగా ఉండటం యువతను ఆకట్టుకుంది. ETV Winలో విడుదలైన తర్వాత ఇతర భాషల ప్రేక్షకులు కూడా డిమాండ్ చేయడంతో ఇప్పుడు ఈ సినిమా Netflixలో కూడా అందుబాటులోకి వచ్చింది. రాజీవ్ కనకాల, ఎస్.ఎస్. కాంచి, జై కృష్ణ మరియు నిఖిల్ అబ్బూరి ఇతర పాత్రల్లో నటించగా, ఆదిత్య హాసన్ ఈ చిత్రాన్ని సపోర్ట్ చేశారు. ఇలా ఈ రెండు సినిమాలతో పాటుగా కొత్తవారితో వచ్చిన 'రాజు వెడ్స్ రాంబాయి' కూడా ఒక సూపర్ సర్ప్రైజ్ హిట్ గా నిలిచింది. పెద్ద స్టార్స్ లేకపోయినా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తారని ఈ చిత్రాలు నిరూపించాయి. మరిన్ని చిన్న సినిమాలు ఇలాగే విజయం సాధించి కొత్త టాలెంట్ కి మరింత ఆదరణ అందిస్తాయి అని ఆశిద్దాం.

# ఈ ఏడాది భారీ డిజాస్టర్లుగా నిలిచిన చిత్రాలు ఇవే..!

ప్రతి నెలా, ప్రతి వారం థియేటర్లలోకి ఎన్నో సినిమాలు ప్రేక్షకులను అలరించేందుకు వస్తూనే ఉంటాయి. ప్రతి ఏడాది లానే ఈ సంవత్సరం కూడా ఎన్నో సినిమాలు రిలీజ్ ప్రేక్షకుల ముందు వచ్చాయి. కాగా మరో మూడు రోజులలో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టనున్న తరుణంలో.. ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగ్గ విజయం సాధించిన చిత్రాలు అంటే తక్కువగానే ఉన్నాయని చెప్పాలి. విజయాల కంటే పరాజయాలే సినీ పరిశ్రమకు అధికంగా ఎదురయ్యాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది విడుదలైన సినిమాల్లో ప్రేక్షకుల దృష్టిలో 'చెత్త సినిమాలు'గా ముద్ర వేయించుకున్నవి కూడా కొన్ని ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే టాలీవుడ్‌కు భారీ నష్టాలను మిగిల్చిన 10 పెద్ద డిజాస్టర్ చిత్రాలు ఏంటో తెలుసుకుందాం. ఈ జాబితాలో స్టార్ హీ రోల చిత్రాలతో పాటు యంగ్ హీరోల సిని మాలు కూడా ఉన్నాయి. పలు చిత్రాలు నిర్మాతలకు కోలుకోలేని నష్టాలను మిగి లిస్తే.. మరి కొన్ని అయితే ప్రొడక్షన్ ఫుడ్ ఖర్చులను కూడా తెచ్చిపెట్టలేదనే అపవాదు మూటగట్టుకున్నాయి. అవేంటో మీకోసం ప్రత్యేకంగా.. ఈ లిస్టులో ముందుగా గత సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్' చిత్రం ఉంది. రామ్ చరణ్ హీరోగా.. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. అయితే ఊహించని విధంగా ఈ చిత్రం ఘోర పరాజయం పాలైంది. దాదాపు రూ. 450 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం చివరికి రూ. 100 కోట్ల షేర్‌ను మాత్రమే వసూలు చేసి అతిపెద్ద పరాజయాలలో ఒకటిగా నిలిచింది. 2. హరిహర వీరమల్లు.. పవన్ కళ్యాణ్ హీరోగా.. జ్యోతి కృష్ణ దర్శకత్వంలో రూపొందిన 'హరిహర వీరమల్లు' ఈ జాబితాలో రెండో స్థానంలో ఉంది. ఈ చిత్రంపై విడుదల ముందు పెద్దగా ప్రచారం (బజ్) లేదు. దాదాపు రూ. 300 కోట్ల భారీ వ్యయంతో నిర్మితమైన ఈ సినిమా.. కేవలం రూ. 60 కోట్లు మాత్రమే షేర్ రూపంలో రాబట్టి, ఈ ఏడాది అతిపెద్ద డిజాస్టర్‌లలో ఒకటిగా నమోదైంది. 3. అఖండ 2.. బాలయ్య – బోయపాటి శ్రీను కాంబినేషన్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం "అఖండ 2". కాగా 'అఖండ' మూవీకి సీక్వెల్ గా వచ్చింది ఈ చిత్రం. ఈ సినిమాలో సంయుక్త హీరోయిన్ గా నటించగా.. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించారు. అయితే ప్రారంభంలో ఈ చిత్రానికి భారీ కలెక్షన్స్ వచ్చినా.. ఆ తర్వాత ఆశించిన స్థాయిలో అంచనాలను అందుకోలేక పంపిణీదారులకు భారీ నష్టాలను మిగిల్చింది. 4. మాస్ జాతర.. ఈ జాబితాలో చిత్రం రవితేజ నటించిన 'మాస్ జాతర'. 'ధమాకా' వంటి రూ. 100 కోట్ల బ్లాక్ బస్టర్ తర్వాత రవితేజ, శ్రీలీల కాంబి నేషన్‌లో వచ్చిన ఈ సినిమాపై ముందు నుంచి సానుకూల అంచనాలే క్రియేట్ అయ్యా యి. కానీ విడుదలయ్యాక డిజాస్టర్ టాక్‌ను మూటగట్టుకుంది. రూ. 40 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 10 కోట్ల లోపే షేర్‌ను కలెక్ట్ చేసింది. 5. కన్నప్ప.. భారీ తారాగణంతో మంచు విష్ణు హీరోగా వచ్చిన సినిమా 'కన్నప్ప'. విడుదల ముందు మాత్రం ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ దాదాపు 20 నిమిషాల నిడివితో అతిథి పాత్రలో కనిపించనున్నారనే వార్త ప్రచారాన్ని మరింత పెంచింది. అయితే చివరికి సినిమా డిజాస్టర్ అయింది. సుమారు రూ. 200 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమైన ఈ చిత్రం కేవలం రూ. 25 కోట్లను మాత్రమే సేకరించి, బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలైంది. 6. కింగ్‌డమ్.. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా.. గౌతమ్ తిన్ననూరి దర్శ కత్వంలో వచ్చిన 'కింగ్‌డమ్' కూడా ఈ ఏడాది డిజాస్టర్ చిత్రాల జాబితాలో చేరింది. నిజానికి ఈ సినిమాపై విడుదల ముందు విపరీతమైన అంచనాలు ఏర్పడ్డాయి. ఆడియెన్స్ అంచనాలను అందుకోలేక, బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా పరాజయం పాలైంది. రూ. 130 కోట్ల బడ్జెట్‌తో నిర్మిత మైన ఈ చిత్రం కేవలం రూ. 50 కోట్ల షేర్‌ను మాత్రమే వసూలు చేసింది. 7. ఆంధ్రా కింగ్ తాలూకా.. రామ్ పోతినేని నటించిన ఈ సినిమా మంచి మౌత్ టాక్ తెచ్చుకుంది కానీ బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగ్గ కలెక్షన్స్ ని రాబట్టలేకపో యింది. 8.తమ్ముడు.. నితిన్ హీరోగా, వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'తమ్ముడు' చిత్రం ఈ ఏడాది అత్యంత భారీ పరాజయా లలో ఒకటిగా నిలిచింది. దాదాపు రూ. 75 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం, కేవలం రూ. 4 కోట్ల షేర్‌ను మాత్రమే వసూలు చేసింది. 9.ఘాటీ.. క్రిష్ దర్శకత్వంలో అనుష్క నటించిన చిత్రం 'ఘాటీ'. థియేటర్ల వద్ద చాలా మంది ప్రేక్షకులు ఇంటర్వెల్ వద్దే బయటకు వచ్చారంటే, ఈ సినిమా ఎంతగా నిరాశపరిచిందో చెప్పనవసరం లేదు. సుమారు రూ. 50 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం రూ. 3 కోట్ల షేర్‌ను మాత్రమే కలెక్ట్ చేసింది. 10.జాక్.. 'టిల్లూ స్క్వేర్' చిత్రంతో రూ. 120 కోట్లు వసూలు చేసిన సిద్ధు.. ఆ తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో కలిసి 'జాక్' చిత్రాన్ని రూపొందించాడు. ఈ సినిమాపైనా ముందు నుంచి ప్రజల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే విడుదలయ్యాక ఇది ప్రేక్షకులను తీవ్రంగా నిరాశపరిచింది. దాదాపు రూ. 40 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమైన ఈ సినిమా కేవలం రూ. 4 కోట్లను మాత్రమే వసూలు చేసి డిజా స్టర్‌గా నిలిచింది. ఈ 10 చిత్రాలే కాకుండా, ఈ ఏడాది ఇంకా చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద పరాజయాలుగా నిలిచాయి. అయితే, వాణిజ్యపరంగా నిర్మాతలకు అత్యంత భారీ నష్టాలను మిగిల్చిం ది మాత్రం ఈ 10 చిత్రా లే. వీటితో పాటు బ్రహ్మానందం, లైలా, మజా కా, షణ్ముఖ, ఓదెల 2, అర్జున్ సన్నాఫ్ వైజ యంతి, సారంగపాణి, సుందరకాండ, 12 A రైల్వే కాలనీసినిమాలుడిజాస్టర్స్‌గా నిలిచాయి.







# సూర్య, కార్తీ కూడా ఆయన దగ్గర శిక్షణ తీసుకున్నారు



యంగ్ హీరోపై ఆది ప్రశంసలు ఫిల్మ్ ఇండస్ట్రీలో చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోలుగా మారిన వారు ఎందరో ఉన్నారు. తమదైన టాలెంట్ తో ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకొని నటులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో అలా తరుణ్ నుంచి తేజా సజ్జా వరకు పలువురు ఆడియన్స్ ని మెప్పించారు. ఈ కోవాకి చెందిన వారిలో మహేంద్రన్ కూడా ఒకరు. తమిళం, తెలుగు, మలయాళం ఇలా అన్ని భాషలలో బాల నటుడుగా దాదాపు 130 సినిమాలలో నటించాడు. ఆ తర్వాత చదువుల కోసం మూవీస్ కి గ్యాప్ ఇచ్చి మళ్లీ గత కొంతకాలంగా ముఖ్యపాత్రలతో మెప్పిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ సినీ అభిమానుల మధ్య కోలాహలంగా సాగింది. యంగ్ హీరోలు ఆది సాయికుమార్, ఆకాష్ జగన్నాథ్ ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసి చిత్ర యూనిట్‌కు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా హీరో మహేంద్రన్ మాట్లాడుతూ ... ఆది నాకు మంచి ఫ్రెండ్. శంబాల హిట్ తో సాయికుమార్ గర్వపడేలా విజయాన్ని అందుకున్నారు. ఆకాష్ ఈ ఈవెంట్ కు రావడం హ్యాపీగా ఉందని మహేంద్రన్ చెప్పుకొచ్చాడు. తెలుగు ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఎప్పటికీ మర్చిపోలేనని, తన ప్రపంచమంతా సినిమానే అని ఉద్వేగంగా చెప్పారు. కొత్త హీరోల పోటీ ఉన్నా, ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా కష్టపడుతున్నానని, ఈ సినిమా కోసం నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా సహకరించారని కొనియాడారు. హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ .. మహేంద్రన్ నాకు మంచి ఫ్రెండ్. మేము చెన్నైలో పాండియన్ అనే మాస్టర్ దగ్గర ఫైట్స్ నేర్చుకున్నాం. మాతో పాటు సూర్య, కార్తి, ఆర్య కూడా పాండియన్ దగ్గర ఫైట్స్ నేర్చుకునేవారు. మహేంద్రన్ మంచి యాక్టర్. మాస్టర్ సినిమాలో విజయ్ సేతుపతి చిన్నప్పటి రోల్ లో అదుతేంగా నటించాడు. ఈ సినిమా ఆయనకు మంచి పేరు తీసుకురావాలి. ప్రొడ్యూసర్స్ శ్రీనివాసులు, వేణుగోపాల్, డైరెక్టర్ రాకేష్, హీరోయిన్ యష్న, ఇంకా నీలకంఠ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ సినిమాను జనవరి 2న థియేటర్స్ చూసి హిట్ చేయండి. అందరికీ హ్యాపీ న్యూఇయర్. అన్నారు. 1994లో కోలీవుడ్‌లోకి బాల నటుడిగా ఎంట్రీ ఇచ్చిన మహేంద్రన్.. తెలుగులో కూడా పలు చిత్రాల్లో నటించాడు. మోహన్ బాబు నటించిన పెదరాయుడు సినిమాల్లో కనిపించాడు. అలానే ఆహా, దేవి, పెళ్లి చేసుకుందాం, నీ స్నేహం, లిటిల్ హార్ట్స్ వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. లిటిల్ హార్ట్స్ మూవీలో అదుతేమైన నటనకు గాను ఉత్తమ బాలనటుడిగా నంది పురస్కారాలు సైతం సొంతం చేసుకున్నాడు. రీసెంట్ గానే దళపతి విజయ్ "మాస్టర్" సినిమాలో యంగ్ భవాని రోల్‌లో కూడా అదరగొట్టాడు.